

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

ఆదివారం,12 అక్టోబర్ 2025

8 పేజీలు


## జీఎస్టీ ప్రయోజనాలు

# ప్రజలకు అందాలి

**- పాత జీఎస్టీ వసూలు చేసినట్లు ఫిర్యాదు అందితే తక్షణమే చర్యలు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ 2.0 ప్రయోజనాలు ప్రజలందరికీ అందాల్సిందేనని,ఈ విషయంలో సహకరించని వర్తకులపై ప్రజలు చేసే ఫిర్యాదులను పరిగణనలోనికి తీసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు పెద్దఎత్తున ప్రయోజనాలు కల్పించే ఉద్దేశ్యంతో జీఎస్టీలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చాయని, జీఎస్టీ ఫలాలు ప్రజలందరికీ అందేలా వాటిని అమలు చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కానీ కొంతమంది వర్తకులు కొత్త జీఎస్టీ విధానాన్ని అమలు చేయకుండా పాత జీఎస్టీ స్లాబ్‌ల ప్రకారమే వసూలు చేస్తున్నారన్న ప్రజల అభిప్రాయాలపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. జీఎస్టీ ప్రయోజనాలకు సంబంధించి ప్రజలనుండి ఫిర్యాదులు స్వీకరించాడానికి, సందేహాలను నివృత్తి చేసేందుకు ఏలూరు జిల్లాలో 8712631283 ఫోన్ నెంబర్‌తో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్,హెల్ప్‌డెస్క్‌లను అధికారులు ఏర్పాటు చేశారు.అంతేకాక రాష్ట్ర స్థాయిలో కూడా జీఎస్టీ ఫిర్యాదుల నమోదుపై 87126 31279 ఫోన్ నెంబర్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు .ప్రత్యేక కమాండ్‌కంట్రోల్ రూమ్‌లకు వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి, ఫిర్యాదులో అంశాలపై విచారణ చేసి సంబంధిత వర్తకులపై నిబంధలననుసరించి చర్యలుతీసుకోవాలని, అదే విధంగా ప్రజలు తెలియజేసే సందేహాల ను నివృత్తి చేయాలని వాణిజ్య శాఖ అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.

## పిఎం ధన్ ధాన్య కృషి యోజనతో

# రైతులకు ఎంతో లబ్ధి

**- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ,జిల్లా కలెక్టర్ నాగరాణి**





**ఉండి,మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషియోజనపథకంరైతులకు ఎంతోలబ్ధి చేకూరుస్తుందని, వ్యవసాయ రంగంలో సరికొత్త మార్పు తీసుకువస్తుందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.శనివారం న్యూఢిల్లీలోని నేషనల్‌అగ్రికల్చరల్ సైన్స్‌కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి)నుంచి నిర్వహించిన ప్రధానమంత్రి ధన్‌ధాన్యకృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభో త్సవ కార్యక్రమంలో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనగా,ఉండి మండలం ఉండి కృషి విజ్ఞాన కేంద్రం సమావేశ మందిరం నుండి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారంద్వారా వీక్షించే కార్యక్రమం జరిగింది. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని,గత ప్రభుత్వాలు రైతాంగాన్నిపూర్తిగానిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం, వారికీ రెట్టింపు ఆదాయాన్ని పెంచడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నేడు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని

- తరువాయి 2లో..

# సూపర్ జిఎస్టి బెన్ఫిట్ బజార్ సద్వినియోగం చేసుకోవాలి

**- 13 నుండి 19 వరకు కాస్మోపాలిటన్ క్లబ్‌లో ఏర్పాటు**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా దసరా నుండి జిఎస్టి స్లాబులు తగ్గింపులపై ప్రచారాన్ని ప్రారంభించి కొనసాగించడం జరుగుచున్నదన్నారు. జిఎస్టి తగ్గింపుల ప్రచారాన్ని నాలుగు కేటగిరీలుగా విభజించి మూడు వారాలపాటు వివిధ వస్తువుల ప్రదర్శనలతో అవగాహన కలిగించే విధంగా ప్రచారాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా అక్టోబర్ 13 నుండి అక్టోబర్ 19 వరకు భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ నందు జిల్లా యంత్రాంగం చొరవతో 'భీమవరం సూపర్ జీఎస్టీ బెన్ఫిట్ బజార్' ను నిర్వహించడం జరుగుతుందని, బజార్లో వివిధ వస్తువులను తగ్గింపుపై అమ్మకాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు బజార్ తెరిచి ఉంటుందని, ప్రవేశం ఉచితం అని తెలిపారు. వినియోగదారులకు పండుగ సీజన్ డిస్కౌంట్లు, కాంబో ఆఫర్‌లు,బోనాంజాలు కూపన్లు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు.మేక్ ఇన్ ఇండియా,ఓకల్ ఫర్ లోకల్‌తో అనుసంధానించబడిన'లోకల్‌ను కొనండి – స్థానికంగా నిర్మించండి" అనే స్ఫూర్తిని ప్రోత్సహించడానికి

- తరువాయి 2లో..



# విద్యారంగంలో నూతన సంస్కరణలకు

# మంత్రి లోకేష్ ప్రాధాన్యత

**- ఛాంబర్స్ కళాశాల**

**గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో మంత్రి రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక ఛాంబర్స్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నూతన భవనాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ జగన్ పెండింగ్ పెట్టిన ఫీజు బకాయిలను కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ.1200 కోట్లు చెల్లించిందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా విద్యారంగంలో నూతన సంస్కరణలు మంత్రి నారా లోకేష్ తీసుకొస్తున్నారని, గత ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకపోగా వారిని గంజాయికి బానిసలుగా జగన్ ప్రభుత్వం చేసిందని ఎద్దేవా చేశారు ,హైటెక్ సిటిని నిర్మించి,

- తరువాయి 2లో..

# పరిశ్రమలు స్థాపనతో గ్రామాభివృద్ధి - ఉపాధి అవకాశాలు

- కె.ఎస్.ఎన్.రైస్ మిల్లు ప్రారంభోత్సవంలో మంత్రి దుర్గేష్
- ఎమ్మెల్యేలు బాలరాజు,వెంకటరాజు, ముప్పిడి,మాజీ ఎంపి వెంకటేష్,బొరగం





**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్:** రైతులు పండించిన పంటకు మంచి గిట్టుబాటు ధరను యాజమాన్యం కల్పించాలని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు.కొయ్యలగూడెం గ్రామానికి చెందినటువంటి కొల్లూరి సత్యనారాయణ (సత్తిబాబు). మండలం పరిధిలో ఉన్న పొంగుటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన విజయ భాస్కర ఇండస్ట్రీస్‌ను.ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు నిర్మించుటవలన స్థానిక యువతకు ఉపాధి అవకాశాలుఅందుతాయి అన్నారు. అదేవిధంగా గ్రామఅభివృద్ధికి సహాయ

- తరువాయి 2లో..

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన



ఏలూరు,మేజర్ న్యూస్ : దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శనివారం ఏలూరు సర్వజన ఆసుపత్రిలో సైకియాట్రీ డిపార్ట్మెంట్ నందు 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హెచ్.ఓ.డి. డా. సి. హెచ్.వంశి కృష్ణ పాల్గొన్నారు. హెచ్.ఓ.డి. మాట్లాడుతూ "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యు.హెచ్.ఓ.) ఈ సంవత్సరం థీమ్‌ను "విపత్తులు, ఆపత్కాలంలో మానసిక ఆరోగ్య సేవలకు ప్రాధాన్యత" గా ప్రకటించింది. ప్రకృతి విపత్తులు, ఆరోగ్య అత్యవసర పరిస్థితులు,ఇతర సంక్షోభ సమయాల్లో మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, దానికి తగిన సేవలను అందించడం ఎంత అవసరమో ఈ థీమ్ నొక్కి చెబుతోంది, శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం కూడా మన సంపూర్ణ ఆరోగ్యానికి అత్యంత కీలకం అన్నారు. అనంతరం సంస్థ కో–ఆర్డినేటర్ డి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ "మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సేవలను మరింతగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# విద్యారంగంలో నూతన సంస్కరణలకు మంత్రి లోకేష్ ప్రాధాన్యత

మొదటిపేజి తరువాయి

ఉభయ తెలుగురాష్ట్రాల్లో పెద్ద ఎత్తున యువత ఐటి వైపు వెళ్ళేలా ప్రోత్సహించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. సాఫ్ట్ వేర్ అంటే బెంగుళూరు, చెన్నై, పూణే మాత్రమే కాదు,సాఫ్ట్ వేర్ అంటే హైదరాబాద్ అనే విధంగా సైబరాబాద్‌ను నిర్మించిన వ్యక్తి చంద్రబాబు ఇప్పటికే పోలీస్ శాఖలో 6వేలకు పైగా,డిఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ప్రభుత్వం కోటమే ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ,ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ చైతన్య రాజు,రేపాక ప్రవీణ్ భాను, సొప్రాప్ కామర్స్ కార్యదర్శి కటారి నాగేంద్ర కుమార్,ప్రిన్సిపల్‌గిరిశాల వెంకటేశ్వర రావు, కంచర్ల రాజేష్, కళాశాల కార్యదర్శి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మార్కండేయ స్వామి,శ్రీ పట్టాభి రామాలయం చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం



పెనుమంట్ర,మేజర్ న్యూస్: మండలంలోని పోలమూరు గ్రామంలో రెండు దేవాలయాలకు చైర్మన్ పదవులను నియమించగా శనివారం వారు ప్రమాణం స్వీకరించారు. శ్రీ మార్కండేయ స్వామి ఆలయానికి చైర్మన్‌గా సుందర ధర్మారావు, శ్రీ పట్టాభి రామాలయం ఆలయం కు చైర్మన్ గా వేంద్ర దుర్గారావులతో నియోజకవర్గం టీ డీ పీ యువ నాయకులు పితాని వెంకట్ ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, చింతపల్లి రామకృష్ణ, తోరం వెంకన్నబాబు, పెన్మె త్స వివేక రాఘవేంద్ర రాజు, అలీ జిన్నా, యామజాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దారుడు మృతి



నూజివీడు,మేజర్ న్యూస్ : మండలంలోని మీర్జాపురం గ్రామ శివారులో నీ కంఢ్రిక గొల్లగూడెం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తున్న వ్యక్తి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించే పనిలో ఉన్నారు.నూజివీడు నుండి హనుమాన్ జంక్షన్ వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. పోలీసులు మృతుని వివరాలు సేకరిస్తున్నారు.

## 117 మందిపై బైండోవర్ కేసులు : ఎక్సైజ్ సీఐ రాంబాబు



నరసాపురం,మేజర్ న్యూస్ : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు నర్సాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలోని 27 షాపులలో తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ ఎస్ రాంబాబు తెలిపారు. శనివారం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న117 మందిపై బైండోవర్ కేసులు పెట్టి స్థానిక తహసిల్దార్ హ్యాండ వర్ చేసినట్టు ఆయన తెలిపారు. నర్సాపురం ప్రాంతంలోని అన్ని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు పాట దక్కించుకున్న వారే నిర్వహిస్తున్నట్లు,సిండికేట్లుగా ఏర్పడలేదని ఆయన తెలిపారు. కల్తీ మద్యం అమ్మకాలు జరగకుండా ప్రతిరోజు షాపుల నుండి శాంపిల్స్ సేకరిస్తున్నట్లు, ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు జరుగుతున్నాయని సిఐ తెలిపారు.

# ఘనంగా యేసు కృపా సువార్త సంఘం ప్రథమ వార్షికోత్సవ వేడుక





యలమంచిలి,మేజర్ న్యూస్ : మండలంలోని చించినా ద అరుంధతి పేట యేసు కృపా సువార్త సంఘం ప్రథమ వార్షికోత్సవ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సువార్తికుడువిప్పర్తి కన్నం వాక్యోపదేశం చేశారు. యేసు కృపా సువార్త సంఘాల అధ్యక్షులు బ్రదర్ విప్పర్తి రామారావు,స్థానిక సంఘ కాపరిచొప్పల వీర కుమార్, విప్పర్తి వారి పేట సంఘ కాపరి కలిగితి పాల్ రాజు,మాట్లాడారు అనంతరం సంఘం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈకార్య క్రమంలో సంఘ పెద్దలు తెన్నేటి సంపత రావు,టి. స్టాలిన్, మొమ్మిడి వరపు ఇజ్రాల్,యం అహరోను, టి.శివాజీ,టి.నాగరాజు, పి.సాయి బాబు,టి.వెంకటేశ్వరరావు సంఘ పెద్దలు, యూత్, స్త్రీల సమాజం పాల్గొన్నారు.

# పిఎం ధన్ ధాన్య కృషి యోజనతో రైతులకు ఎంతో లబ్ధి

మొదటిపేజి తరువాయి

ప్రారంభించు కున్నమ న్నారు.కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించి వాటిని వినియోగిం చుకునేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.ఈపథకం అమలుకు దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ప్రత్యేకంగా ఎంపిక చేశారు అన్నారు. దీనిలో భాగంగా మన రాష్ట్రంలో నాలుగు జిల్లాలలో అమలుకు వర్తింపు చేశారు అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో ఈ సంవత్సరం నుండి అమలు జరుగుతుందన్నారు. పీఏసీ చైర్మన్, శాసనసభ్యులుపులపర్తి రామాంజనేయు లు మాట్లాడుతూ నేడు ప్రారంభించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమం రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తుల స్టాల్ ను, సమాచార కేంద్రాన్ని, కృషి విజ్ఞాన కేంద్ర ప్రాంగణంలో పెంచుతున్న పండ్ల మొక్కలు, పూల మొక్కలు, ఇండోర్ ప్లాంట్స్ ను, వరి రకాల ప్రదర్శన క్షేత్రాన్ని, వరి విత్తనోత్పత్తి క్షేత్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఆనంద్ కుమార్,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.మల్లికార్జునరావు,జిల్లాలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు,ఎన్ఆర్‌పి అగ్రహారం సర్పంచ్ కనకదుర్గ, విద్యార్థులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి బెన్ఫిట్ బజార్ సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజి తరువాయి

దోహదపడుతుందన్నారు.సూపర్‌జీఎస్టీ బెన్ఫిట్ బజార్ నందు ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు, ఎంఎస్ఎం ఈలు, స్టార్టప్ లు,హస్తకళలు, చేనేత, వస్త్రాలు,ఫ్యాషన్ వస్తువులు, గృహోపక రణాలు, పుస్తకాలు, స్టేషనరీ, వ్యవసాయ పరికరాలు, వ్యవసాయ యంత్రాలు, గృహాలంకరణ, ఫర్నిచర్, పర్యాటకం,ఆతిథ్య ప్రదర్శనలు,ఆటోమొబైల్, తదితర వస్తువులను మెగా డిస్కౌంట్ తో అమ్మకాలు జరుగుతాయన్నారు. ప్రతి సాయంత్రం సాంస్కృతిక, వినోదం కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే పిల్లల ప్లే జోన్,ఫుడ్ కోర్టులు ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ నెల 19 గ్రాండ్ ఫినాలేగా దీపావళి దియా లైటింగ్ వేడుక, రాఫెల్ డ్రాలు, బహుమతులు, లక్కీ బొనాంజాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.భీమవరం సూపర్ జీఎస్టీ బెన్ఫిట్ బజార్ ను అన్ని శాఖల అధికారులు, వ్యాపార ప్రతినిధులు, వినియోగదారులు విజయవంతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పరిశ్రమలు స్థాపనతో గ్రామాభివృద్ధి - ఉపాధి అవకాశాలు

మొదటిపేజి తరువాయి

సహకారాలను అందజేస్తుందని రైతులకు మేలు చేసే విధంగా యాజమాన్యం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర పర్యాటక,సినిమా ట్రోఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భారీ పరిశ్రమలు స్థాపించటంతో గ్రామ అభివృద్ధికి, నిరుద్యోగ యువతకు ఉపాధి, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను కల్పించాలి. దేశానికి రైతు వెన్ను ముఖా, రైతుశ్రమను గుర్తించి కూటమి ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ ద్వారాచేయూతనిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ. వెంకటేష్ ,కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు,మద్దిపాటి వెంకటర రాజు,రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, చింతలపూడి టిడిపి పరిశీలకులు పారేపల్లి రామారావు, వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గిన శ్రీను, జనసేన మండల అధ్యక్షుడు తోట రవి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, ప్రముఖులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



– ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి బుద్ధ వెంకటరావు

**పెదవేగి ,మేజర్ న్యూస్ :** ఏపీ ఆయిల్ ఫెడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏపీ ఆయిల్ ఫెడ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, హమాలి వర్కర్స్ యూనియన్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జనరల్ బాడి సమావేశం జరిగినది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధ వెంకటరావు మాట్లాడుతూ ఆయిల్ పెట్ ఫ్యాక్టరీ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన కొన్ని సౌకర్యాలు కల్పించడంలో విఫలమైనారని. ప్రభుత్వ రంగ సంస్థ ఐనా మేనేజ్మెంట్ వారి వద్ద చట్టపరమైన రాయితీలతో అగ్రిమెంట్ చేయించుకున్న కాంట్రాక్టర్, ఆ చట్టాన్ని అమలు చేసే విషయంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని,ఇది సరైనది కాదని అన్నారు. చట్ట పరిధిలో ఉన్న డబల్ ఓటీ అమలు చేయాలని,నేషనల్ హాలిడేస్, ఫెస్టివల్ హాలిడేస్ అమలు చేయాలని,కనీస సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలని,డిమాండ్ చేస్తున్నారు. తక్షణం కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కారం దిశగా ఆలోచించాలని లేనిపక్షంలో మా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఫ్యాక్టరీలో ప్రిన్సిపాల్ ఎంప్లాయ్‌గా ఉన్న ఏపీ ఆయిల్ ఫెడ్ సీనియర్ మేనేజర్ సుధాకర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు అనుబంధ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు మానికొండ కాంతారావు,హమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి హరిబాబు,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ తాత నాగేశ్వర రావు, నాగరాజు,ధర్మేంద్ర,ఎస్కే సాహెబ్, ఈశ్వరరావు, శంకర్, సంభంగి ప్రసాదు, వంగపండు శ్రీను, అప్పారావు, తాతి నాయుడు, కే చక్రవర్తి, జి.రత్నం, వినోదు, ఎస్ కే భాష, జి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## హిల్ పారడైజ్ లో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ వైద్య బృందం ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా మండల పరిధి తోటపల్లి గ్రామంలో గల హిల్ పారడైజ్ స్కూల్ ఆవరణలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా వందలాదిమంది విద్యార్ధిని విద్యార్థులకు ఉచితముగా కంటివిద్యార్ధిని, విద్యార్థులకు ఉచితముగా కంటి, దంత పరీక్షలు నిర్వహించారు. అంతేగాక నోటి పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత,కౌమార బాలికల ఆరోగ్యం పై అవగాహన, మానసిక సమస్యలపై ,చదువులో వెనకబడి ఉన్న పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం వైద్య బృందం,ఆగిరిపల్లి ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యులు డాక్టర్. జగన్మోహన్, సగ్గురు ప్రాథమిక వైద్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.గాయత్రి, హిల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపల్ వై లత చౌదరి, హిల్ హెల్త్ సెంటర్ ఇన్చార్జ్ డాక్టర్ అనిత, వైద్య సిబ్బంది సుజాత, దేవమణి ప్రాథమిక వైద్య కేంద్రంసూపర్వైజర్స్ కె.జె.మరియమ్మ, జోషి,ఏఎన్.సునీత, ఆశా వర్కర్లు విజయశ్రీ, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## పిఎంపిల నూతన కార్యవర్గం ఎన్నిక



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక లయన్స్ క్లబ్ నందు ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాలకొల్లు పట్టణ,మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా అంబటి శేషగిరి, కార్యదర్శి అందే మల్లికార్జునరావు,కోశాధికారి అందే ఈశ్వరరావు, సభ్యులను ఎన్నుకున్నారు.

వీరి చేత ఉటుకూరి గంగాధర రావు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పీఎంపీ డబ్బ్యా అధ్యక్షులు కె.వి ప్రసాద్,ఎల్.సుబ్బారాయుడు,జి.పుల్లారావు,రాష్ట్ర నాయకులైన వి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెముక లేని మోడీ సర్కార్‌ని నిలదీయాలి



– అమెరికా ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వెన్నెముక లేని మోడీ సర్కార్‌ని నిలదీయాలని, అమెరికా ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం దేశ యువతకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పోరపేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన 'ట్రంప్ సుంకాలు – దేశంలో ప్రభావం"అనే అంశంపై జరిగిన స్టడీ సర్కిల్‌కు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బలరాం, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ పెట్టుబడి దారి వ్యవస్థ, సామ్రాజ్యవాదం సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు వాటినుండి బయటపడేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా ట్రంప్ సుంకాలను విధించడం, యుద్ధాలను ప్రోత్సహించి తమ ఆయుధాలను అమ్ముకునే పని చేస్తున్నారని తెలిపారు. ట్రంప్ సుంకాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని అన్నారు. అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధంగా సుంకాలు విధిస్తున్నా, అమెరికా నుండి భారత్ లోకి దిగుమతి అవుతున్న వస్తువులపై సుంకాలను పూర్తిగా ఎత్తివేయాలని, భారత్ నుండి ఐగుమ్మితే వాటిపై భారీగా సుంకాలు వేస్తామని ట్రంప్ ప్రకటిస్తున్నా వెన్నెముకలేని మోడీ సర్కార్ గట్టిగా వ్యతిరేకించడం లేదని,అమెరికా సామ్రాజ్యవాదానికి,పెట్టుబడిదారీ వ్యవస్థకు లోబడి పోయిందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శ్రీనివాస్, పి రామకృష్ణ, జిల్లా నాయకులు పి రవికుమార్, కే లెని, ఈ ఆదిశేషు, ఎం ఇస్సాక్, జె గోపి, ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## లింగ అసమానతలు లేకుండా అవగాహన పెంచాలి



**పోదూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు లేకుండా అవగాహన ప్రజలు లో పెంచాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వి ప్రసాద్ తెలిపారు, పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ విద్య, పోషణ,చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహాలు పై ప్రజలు లో అవగాహన కల్పించాలని తెలిపారు బాలిక లు యువతులు వారివారి రంగాలలో పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని తెలియపరిచి స్ఫూర్తిని నింపాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి, జె.సత్యనారాయణ ఆరోగ్య విస్తరణ అధికారి, ఎస్ మీరమ్మ పీహెచ్ ఎన్, వై వీరమ్మ సిహెచ్ఓ,సిహెచ్ పద్మ హెచ్‌వి, ఏఎన్ఎం శ్రీదేవి, శేషరత్నం లాబ్ టెక్నీషియన్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి : ఐదుగురి అరెస్టు

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని గుణ్ణంపల్లి గ్రామం శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై సుధీర్ తన సిబ్బందితో దాడి చేసి 5గురు పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేసి వారు వద్ద నుండి 1900 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

## ఆక్రమణకు గురైన స్మశాన వాటిక - న్యాయం చేయాలని ఎమ్మెల్యేకి వినతి



**చింతలపూడి, మేజర్ న్యూస్ :** మండలం లోని వెంకటాపురం పంచాయతీలో ఓసి, ఎస్సి, బిసిలకు సంబంధించిన స్మశాన వాటిక ఆక్రమణకు గురవుతుందని శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్‌కి స్థానికులు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంలో న్యాయం చేయాలని, సుబ్బారాయుడు గూడెంలో స్మశాన వాటిక లేదు దానిని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. న్యాయం చేయాలని, సుబ్బారాయుడు గూడెంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయించాలని ప్రజలు, నాయకులు విజ్ఞప్తి చేశారు.

## జెపి యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ 125వ జయంతి సందర్భంగా స్థానిక జేపీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జేపీ సెంటర్ నందు సాయి దుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ముందుగా ఎస్సై ఎస్.కె జబీర్ జేపీ చిత్రపటానికి పూలమాల వేసి మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు.

ఎస్సై జబీర్ మాట్లాడుతూ జేపీ యూత్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.డాక్టర్ అత్తిలి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో 220 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. జేపీ యూత్ ఆధ్వర్యంలో షటిల్ పోటలను నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధానం జరిగినది.ఈ కార్యక్రమంలో జేపీ యూత్ ప్రెసిడెంట్ పొదిలి ఫణి శర్మ ,షేక్ ముస్తఫా,తూటికుంట రాము, తదితరులు పాల్గొన్నారు.

# కొప్పాకలో రూ.50 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన





## – చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి, మేజర్ న్యూస్** : ప్రజలకు నాణ్యతతో కూడిన మెరుగైన విద్యుత్ సరఫరా సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని – కొప్పాకలో నిర్మిస్తున్న నూతన సబ్‌స్టేషన్ ద్వారా ఇటు గ్రామాలతో పాటు అటు ఏలూరు నగరానికి సైతం మెరుగైన విద్యుత్ సేవలు అందుతాయని' ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. కొప్పాక గ్రామంలో రూ.50 కోట్లు రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 220/132/33 కెవి. సబ్ స్టేషన్ కు ఎమ్మెల్యే శనివారం ఉదయం భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరాను అందించటంతో పాటు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రోజురోజుకీ పారిశ్రామిక అభివృద్ధి సైతం ముందడుగు వేస్తున్న నేపథ్యంలో, వ్యవసాయం అనుబంధ రంగాల్లో సైతం ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్న సందర్భంగా సదరు డిమాండ్ కు తగ్గట్టు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు దోహదపడేల కొప్పాక గ్రామంలో ఈ నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఏలూరులోని వంగాయిగూడెం వద్ద ఉన్న 132 కెవి సబ్‌స్టేషన్ మాత్రమే ప్రధానంగా విద్యుత్ సరఫరా లో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కొప్పాకలో నిర్మిస్తున్న ఈ నూతన సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే పెదవేగి, పెదపాడు మండలాలోని పలు గ్రామాలకే కాకుండా ఏలూరు నగరానికి సైతం మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి ఎంతగానో దోహదపడుతుందని, సుమారు ఏడాది కాలంలో ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు,గుత్తెదారు సంస్థలకు కూడా సూచించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధాకర్ ,విద్యుత్ శాఖ డిఈ కె.ఎం.అంబేద్కర్ , రాట్నాలగుంట దేవస్థానం చైర్మన్ మన్నే శ్రీనివాస్ సహా పలువురు కూటమి నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దిలో శ్రీ స్వామివారి కార్తీక మాస కరపత్రాల ఆవిష్కరణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : కార్తీక మహోత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యరాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు, దేవాదయ, ధర్మాదాయ శాఖకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సూచించారు. మండలంలోని గుర్వాయిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానం వద్ద శనివారం మద్ది కార్తీక మహోత్సవాలు కరపత్రాలను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆవిష్కరించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి ఆర్.వి. చందన ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మహోత్సవాల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,టిడిపి నాయకులు పరిమి సత్తిపండు,సిహెచ్ రామ లింగేశ్వరరావు,రాజాన పండు, బొబ్బర రాజ్ పాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

– పంచామృత అభిషేకం – మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు ఆలయ ముఖ మండపం నందు పంచామృత అభిషేకం జరిగింది. ఆలయంలో స్వామివారికి పలు పూజా కార్యక్రమాలు జరిగాయని ఈవో ఆర్. వి.చందన తెలిపారు.

# ఏఐటీయూసీలో దివ్యాంగ ఉద్యోగులు, శ్రామికులు చేరిక






## – సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

**ఏలూరు,మేజర్ న్యూస్** : స్థానిక ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ (కపర్ది భవనం) ఆఫీస్ నందు శనివారం ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం సమావేశంజిల్లా అధ్యక్షుడు కుందేటి జయరాజు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు తరగతుల ఉద్యోగ,శ్రామికులు ఏఐటీయూసీ– ప్రజా సంఘాలలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణ చైతన్య,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో అన్ని రకాలుగా వెనకబాటుతనానికి గురవుతున్నది దివ్యాంగులేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటియుసి ప్రజా సంఘాల్లో చేరిన వారిని ఏఐటియుసి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బ్లైండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వీరభద్రరావు, అడ్వకేట్ వీర్రాజు, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి లక్కపోగు రాంబాబు లు మాట్లాడుతూ వికలాంగుల పట్ల సానుభూతి వ్యక్తం చేయటం కాదు సహకారం అందించాలని కోరారు. వికలాంగుల సంక్షేమ భవనానికి ఏలూరులో జిల్లా అధికారులు స్థలం,భవనం ఏర్పాటు చేయాలని కోరారు. వికలాంగుల జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి కిషోర్,ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు వరక శ్యామల, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివ కుమార్ ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ గా కొత్త వీర్రాజు,కో కన్వీనర్ మేడపాటి రాఘవేందర్ రెడ్డి ను ఎన్నుకున్నారు.

ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షులుగా బండి వెంకటేశ్వరరావుఅధ్యక్షులుగా కుందేటి జయరాజు,కార్యదర్శిగా లక్క పోగు రాంబాబు,కోశాధికారిగా డాక్టర్ భూలక్ష్మిఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి మనోజ్ కుమారి ఉపాధ్యక్షులుగా చిన్ని కృష్ణమూర్తి ,బెంజిమెన్ సహా కార్యదర్శులుగా ఏ ప్రసాద్ బాబు, కె వెంకట సత్యనారాయణ లతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వం : మంత్రి దుర్గేష్



**కొయ్యలగూడెం రూరల్, మేజర్న్యూస్** : రైస్ మిల్ ప్రారంభోత్సవా నికి విచ్చేసినటువంటి మంత్రివర్యులు కొయ్యలగూడెం స్థానిక సెంటర్లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న పర్యటక శాఖ మరియు సినిమా ట్రోఫీ మంత్రి కందుల దుర్గేష్ జనసేన మండల పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీను, సాయి ,సీనియర్ నాయకులు చోడి పిండి సుబ్రహ్మణ్యం,సంకు మధుబాబు మంత్రికి స్వాగతం పలికారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ఆ వినాయకుడు గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఆటో డ్రైవర్లుకు ఇటీవల కూటమి ప్రభుత్వం వాహన మిత్ర ద్వారా15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినందుకు స్థానిక స్నేహ యూనియన్ వారు మంత్రివర్యులకు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్**: మండలంలోని దొరసానిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రాయపాటి కృష్ణంరాజు కుమారుడు వివాహ వేడుక కు హాజరై పెళ్లి కుమారుడిని ఆశీర్వదిస్తున్న శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఈ కార్యక్రమంలో ఏ యమ్ సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిపాటి రత్నాజి,యమ్ పి టి సి సభ్యులు అల్లాడ హరేరామకృష్ణ,స్తానిక పార్టీ నాయకులు పసుమర్తి సోమశేఖర్,మద్దాల వెంకటేశ్వర రావు,నాదెళ్ల వేణు, పాతూరి సహృదయ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీలో మూడేళ్లుగా ఉచిత వైద్య సేవలు



**ఏలూరు, మేజర్ న్యూస్**: స్థానిక ఆర్ఆర్ పేటలోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మోకాళ్లు,కీళ్ల నొప్పులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి నేటికీ మూడేళ్లు పూర్తి కావస్తుంది. ఆసుపత్రి ఎండి డాక్టర్ బి కృష్ణ రోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల 30 గ్రామాల నుండి వేలాదిమంది పేద రోగులు శిబిరం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రతి నెల రెండవ శనివారం ఈ శిబిరం నిర్వహిస్తున్నారు. వేలాది రూపాయలు ఖరీదు చేసే ఉచిత వైద్య పరీక్షలు, మందులను ఆయన రోగులకు ఉచితంగా అందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.కృష్ణ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మోకాళ్ళ నొప్పులు,కీళ్ల సమస్యలతో రోగులు ఎంతో బాధ పడుతున్నారని అన్నారు. పేద రోగులకు ఉచితంగా సేవ చేయాలన్న తలంపుతో తాను ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. శిబిరానికి మంచి స్పందన లభించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పేద రోగులు అందరూ ఈ వైద్య సేవలను పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# వేగం పెంచిన ఎమ్మెల్యే నాయకర్



- వ్యూహాత్మకంగా ముందుకు
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా గ్రామాల్లో జోరుగా చేరికలు

**నరసాపురం, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న సందర్భంలో ఇప్పటివరకు నరసాపురం నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి సారించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఇటీవల కాలంలో వేగం పెంచి జనసేన పార్టీ పటిష్టానికి వేగంగా అడుగులు వేస్తున్నారు. ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తి వాదులను గుర్తించి వారిని పార్టీలో చేర్చుకునే పనిలో ఉన్నారు. అంతేకాకుండా పలువురు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను వారి సమర్థత,పనితీరును దృష్టిలో పెట్టుకుని పార్టీ తీర్థం ఇస్తున్నారు. ఇప్పటికే నరసాపురం మున్సిపాలిటీలో అధికారికంగా కొంతమంది, అనధికారికంగా మరి కొంతమంది జనసేన పార్టీకి పనిచేస్తున్నారు. వైసీపీకి చెందినమల్లవరం ఎంపీటీసీ ని పార్టీలో చేర్చుకున్నారు. విజయదశమి పండుగ రోజున మాజీ సర్పంచ్, కాపు సంఘం మండల శాఖ అధ్యక్షుడు అడబాల అయ్యప్ప రాయుడు తోపాటు మరి కొందరు పార్టీలో చేరారు. మొగల్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే ఈ చేరికలు ఊపందుకున్నాయి. తాజాగా శనివారం నరసాపురం మండలంలోని మేజర్ పంచాయతీ, రాజకీయ చైతన్యం కలిగిన కొప్పురు గ్రామం నుంచి సినీ ప్రముఖుడు పోలిశెట్టి నాగ శేషు, మాజీ ప్రజా ప్రతినిధులు చినివిల్లి బాబులు, పోలిశెట్టి మధు, గ్రామ ఉపసర్పంచ్ అందే కవి కుమార్ వంటి సుమారు రెండు వందల మంది జనసేన గూటికి చేరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే నాయకర్ పని చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసాపురం సమన్వయకర్త ముదునూరి ప్రసాదరాజుకు రానున్న ఎన్నికల్లో దీటుగా బదులిచ్చేందుకు వ్యూహాత్మకంగా నాయకర్ అడుగులు వేస్తున్నారు. ఏడాదిగా పాలన పైనే దృష్టి పెట్టిన నాయకర్ పార్టీ పటిష్టత కోసం దృష్టి సారించినట్లు సమాచారం. దీనిలో భాగంగా తొలుత ప్రతిపక్ష పార్టీల్లోని అసమ్మతి వాదులను పార్టీలోకి రప్పిస్తున్నారు.
స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సమర్థత కలిగిన తటస్థులపై కూడా ఆయన దృష్టి పెట్టినట్లు సమాచారం. రానున్నరోజుల్లో వైసీపీకి చెందిన మరి కొంతమందిని పార్టీలో చేర్చుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

# మాజీ మంత్రి పేర్ని నానికి బీసీలు అంటే చులకనా ..?

**కలిదిండి, మేజర్‌న్యూస్** : కైకలూరు నియోజకవర్గ బీసీ నాయకులు శనివారం కలిదిండి మండలం, కోరుకొల్లు గ్రామం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాసరావు (బి ఎస్ ఆర్) మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సీఐ ఏసుబాబు మీద చేసిన అనుచిత వ్యక్యులు తగదని, రాష్ట్రానికి ఒక మంత్రిగా పని చేసిన మీరు విలువలతో కూడిన రాజకీయం చేయాలి. అలా చేయకుండా ఒక వీధి రౌడీలాగా ప్రవర్తించ కూడదని ఆయన అన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సీఐ ఏసుబాబుకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కొచర్ల మాజీ సర్పంచ్ బుసనబోయిన పెద్రాజు, కొమరాపాలేపు సత్యనారాయణ, కైకలూరు నియోజకవర్గ యాదవ సంఘం ఉపాధ్యక్షులు బుసనబోయిన అశోక్‌కుమార్,నియోజకవర్గ తెలుగుయువతప్రధానకార్యదర్శి నున్న సుబ్రహ్మణ్యం ,బుసనబోయిన మణికంఠ, బోయిన మస్తాన్ రాజు,నల్లిబోయిన నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# కల్వర్టు నిర్మాణం ఎప్పుడు ?



- వృద్ధులు,దివ్యాంగుల ప్రయాణానికి భారంగా రహదారి
- గ్రామాల్లోకి ఆటోలు రావడం లేదు ఆసుపత్రులకు పోయేదెలా ?
- అధికారులూ... మొర ఆలకించండి !

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** : మోటార్ సైకిల్ పై ప్రయాణం చేసేవారు చుట్టూ తిరిగి వస్తున్నారు. ఓపిక ఉన్నవారు వేరొకరి మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్నారు. వృద్ధులు దివ్యాంగులు ప్రయాణం చేయాలంటే ఆటోలో దిక్కు ఆ ఆటోలు గ్రామంలోకి రాకపోతే తాము ఆసుపత్రికి వెళ్లాలన్న వేరే ప్రాంతానికి వెళ్లాలన్న తమ ప్రయాణం ఎలా చేయాలి. తమను తీసుకెళ్లే వారెవరు అంటూ వృద్ధులు దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం ఏమిటంటే వంక వారి గూడెం దాట్లవారిగూడెం సీమలవారి గూడెం గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు జీలుగుమిల్లి నుంచి వంకవారి గూడెం వెళ్లేది ప్రధాన రహదారి. జీలుగుమిల్లి నుంచి ఈ గ్రామాలు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈగ్రామాలకు వెళ్లాలంటే సుమారు ఆరు కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుంది. కారణం గ్రామానికి కూతవేటి దూరంలో రహదారి పైన అశ్వరావుపేట వాగు కల్వర్టు ఉంది ఆ కలవర్టు గత ఏడాది అధిక వర్షాలకు వరదలు కారణంగా దెబ్బతిని కొట్టుకుపోయింది. స్పందించిన అధికారులు తక్షణమే మరదమ్మతులు కింద దానిలో మట్టి నింపి రహదారిని పునరుద్ధించారు. అయితే మళ్లీ ఈ ఏడాది కురిసిన వర్షాలకు ఆ మట్టి కాస్త మళ్లీ కొట్టుకుపోయి రహదారికి భారీ గండి పడింది. ఈ గండిపడి 4నెలలు కావస్తున్న అధికారులు స్పందించడం లేదు జీలుగుమిల్లి నుంచి వంక వారి గూడెం గ్రామం మీదుగా తమ గ్రామాలకు వెళ్లే రహదారిని మరమ్మతు చేయండి మహాప్రభువు అంటూ వృద్ధులు దివ్యాంగులు అనేక సందర్భాలలో అనేక మాధ్యమాల ద్వారా వేడుకున్నప్పటికీ అధికారులలో మాత్రం చలనం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వాగు పై ఉన్న కల్వర్టు కొట్టుకుపోయవటంతో శాశ్వతంగా వంతెన నిర్మాణం చేపడతామని అధికారులు వాగ్దానం చేశారు. అది నేటికీ కార్యరూపం దాల్చలేదు కనీసం మట్టితోనైనా నింపితే ప్రయాణం చేసేందుకు అవకాశం కలుగుతుంది కదా అంటున్నారు. యువకులు మోటార్ సైకిల్ పై జీలుగుమిల్లి వెళ్లాలంటే బర్రింకలపాడు మీదుగా ఆరు కిలోమీటర్లు తిరిగి వస్తున్నారు. వృద్ధులు దివ్యాంగులైన తాము మోటార్ సైకిల్ పై ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొంది. తాము ప్రయాణం చేయాలంటే ఆటోలో దిక్కు! ఈ రహదారిలో గండిపడి మరమ్మతులకు గురికావడంతో ఆటోలు గ్రామంలోకి రావడం లేదు దీంతో ఆసుపత్రిలకు వెళ్లాలన్న కార్యాలయాలకు వెళ్లాలన్న శుభకార్యాలకు వెళ్లాలన్న గ్రామాల్లోకి ఆటోలు రాకపోవడంతో ప్రయాణాలు చేయలేకపోతున్నాము అంటున్నారు.

తాము నడిచి వెళ్ళలేక పోతున్నాము. ఇంతటి బాధ ఎవరికి చెప్పుకోవాలో ఎవరు అర్థం చేసుకుంటారు అనిఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి కొట్టుకుపోయిన కల్వర్టు గండిని మట్టితో నింపి రహదారిని పునరుద్దిస్తే గ్రామాల్లోకి ఆటో ప్రయాణాలు జరుగుతాయని తమ కష్టాలు తీరుతాయని మొరపెట్టుకుంటున్నారు.

## చిన్న వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు



**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయం భక్తలతో పోటెత్తింది. స్వామివారికి ప్రీతి కరమైన రోజు శనివారం కావడంతో వేకువజాము నుండి భక్తులు క్యూ లైన్ లో క్యూలు కట్టారు. శేషాచల కొండ భక్తుల వాహనాలతో కిక్కిరిసింది. కేశఖండన క్యూలైన్లు,టికెట్ కౌంటర్లు, అన్ని కంపార్ట్మెంట్లు, దర్శనం క్యూలైన్లు,అనిమేట్ కళ్యాణమండపం ఆవరణ, ప్రసాదం కౌంటర్లు,నిత్యా అన్నదాన సదనము భక్తులతో పోటెత్తాయి. ఆలయ అధికారులు భక్తులకు క్యూలైన్లలో మంచినీళ్లు, మజ్జిగ వితరణ చేశారు. ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు.

ఆలయ ఈఓఎన్‌వి సత్యనారాయణమూర్తి అన్ని విభాగాలలో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## సమాజంలో శాంతి,సేవా గుణం పెంపొందించడమే మతాల సారాంశం





- నిత్య సహాయ మాత 18వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే చింతమనేని,బిషప్ జయరావు

**పెదవేగి,మేజర్ న్యూస్** : పెదవేగి మండలం రాయన్నపాలెం - చింతలపాటివారిగూడెంలో జరిగిన నిత్య సహాయ మాత 18వ వార్షికోత్స వేడుకల్లోఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నిత్య సహాయ మాత విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలు ఎన్ని ఉన్నా సమాజంలో శాంతిని,సేవాగుణాన్ని పెంపొందించడమే వాటన్నింటి ఏకైక సారాంశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్ నీ ఏలూరు రోమన్ కతోలిక పీఠాధిపతి బిషప్ జయరావు పొలిమేర దుస్సాలువాతో సత్కరించి ప్రత్యేకంగా దీవిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన చిన్నారులకు ఎమ్మెల్యే స్వయంగా ఐస్ క్రీములు అందజేస్తూ కాసేపు వారితో ముచ్చటించారు. అనంతరం గ్రామంలోని వృద్ధులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## శ్రీ క్షిరా రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పంచారామ క్షేత్రమైన శ్రీ క్షిరా రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారాన్ని జలవనరులశాఖమంత్రి నిమ్మల రామానాయుడు చేయించారు. ఈ సందర్భంగా ఎడ్ల బజార్ నుంచి ఆలయం వరకు పాదయాత్రతో వెళ్లారు, అనంతరం దేవస్థానం నందు మంత్రి రామానాయుడు ట్రస్ట్ బోర్డు సభ్యులు పూజలు గావించి భోజన ఏర్పాట్లు చేశారు,దేవస్థానం చైర్మన్‌గా మీసాల రామచంద్రరావు సభ్యులు ప్రమాణం చేశారు, ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

# ఐక్యంగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేద్దాం : విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** నియోజవర్గంలో పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేస్తూ రానున్న రోజుల్లో మరింత బలోపేతం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు.శనివారం స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో కొప్పరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పోలిశెట్టినాగ శేషు,పోలిశెట్టి మధుసూధన రావు చిన్నమిల్లి బాబులు,అందే కవి కుమార్ ల ఆధ్వర్యంలో యాదంరెడ్డి సూరిబాబు, అందే భాస్కర రావు,కడలి ఏసుబాబు, గుబ్బల ఏడుకొండలు, కడలి ముత్యం జయుడు ,పీతల శాంసన్ సుమారు 200 మంది వైసీపీ శ్రేణులు జనసేన పార్టీలోకి చేరారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్,కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,డి సిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ వీరికి కండువాలు కప్పి సాదరంగాఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరడం అభినందనీయమన్నారు .పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, వలవల నాని, మైల వసంతరావు, వాతాడి కనకరాజు,బందెల రవీంద్ర పోలిశెట్టి నళిని ,అందే నరేన్ సత్య శ్రీ,జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నేత కోన కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** రాజవరం గ్రామానికి చెందిన జనసేన నాయ కులు కోన కుమార్ తాతయ్య కోన నరసింహ మూర్తి ఇటీవల మృతి చెందడంతో శాసనస భ్యులు చిర్రి బాలరాజు కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నరసింహ మూర్తి ఆత్మకు శాంతి చేకూ రాలని ఆశిస్తున్నానని, కుటుంబీకులు ధైర్యంగా ఉండాలని కోరారు. పార్టీ తోడుగా ఉంటూ అన్ని విధాలుగా సహాయ సహకారా లను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వివాహానికి వచ్చిన వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో రామనుజపురం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టి.నర్సాపురం మండలం శ్రీరామవరం గ్రామానికి చెందిన పరిటాల నాగచందర్రావు (42) సంవత్సరాలు కొయ్యలగూడెం మండలం రామనుజపురం గ్రామంలో నాగ చంద్ర రావు తన అన్న కుమార్తె వివాహానికి వచ్చి ఇంటి ఆవరణలో చెత్త ను శుభ్రం చేస్తూన్నడు. సిక్స్ ఎంఎం ఊస అడ్డుగా ఉన్నదని తొలగిస్తుండగా 11 కెవి విద్యుత్ వైర్లకు తగలడంతో వెంటనే నాగచంద్రరావు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలి



**నరసాపురం, మేజర్ న్యూస్:** అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు, కాంట్రాక్ట్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కనీస భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తెలంగంశెట్టి సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సిఐటియు మండల మహాసభ జరిగింది. ఈ సభకు గుబ్బల రాజేశ్వరి,బొక్క ఆదిలక్ష్మి, పెనుగొండ జ్యోతి రత్నం అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ,కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచడం కార్మికుల్ని, ఉద్యోగుల్ని బానిసలుగా చూడడం మార్చుకోవాలన్నారు. 200 సంవత్సరాల క్రితం పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

అనంతరం సిఐటియు మండలం సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కవురు నరసింహస్వామి,కో కన్వీనర్‌గా గుబ్బల రాజేశ్వరి,బొక్క ఆదిలక్ష్మి కమిటీ సభ్యులుగా చింత రాజారెడ్డి, రావూరి మాణిక్యాలరావు, పులపర్తి రత్నకుమారి, పెనుగొండ జీవరత్నం, కొయ్య ఏసుబాబు, దొంగ రాజేశ్వరి తదితరులను ఏకగ్రీ ఎన్నుకున్నారు.

# రహదారిపై వర్షపు నీరుని తొలగించండి మహా ప్రభో!



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక, నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరటంతో వాహన చోదకులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. శనివారం భారీగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. కైకలూరు–కలిదిండి ప్రధాన రహదారిపై రెండు అడుగులు ఎత్తున నీరు చేరింది. సరైన డ్రైనేజీ లేకపోవడం వల్ల ఉన్న డ్రైనేజీలు ఆక్రమణలకు గురి కావటం వర్షపు నీరు ఎటు పోలేని స్థితిలో గ్రామంలోని సిసి రోడ్లు ముంచెత్తుతున్నాయి.ప్రధానంగా కైకలూరు మండలం రాచపట్నం, సీతనపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై భారీగా నీరు చేరడంతో వాహనాలు .స్కూల్ బస్సులు. కార్లు. ద్విచక్ర వాహనదారులు రాక పోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్డుపై గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ సారథ్యంలో లక్ష్యాలు హెచ్చించి పంట కాలువలు డ్రైన్లు పేరుకుపోయిన గుర్రపు డెక్క కిక్కెస యంత్రాల సాయంతో ప్రక్షాళన చేశారు. అధికారులు స్పందించి రహదారిపై చేరిన నీటిని డ్రెయిన్‌లోకి మళ్లించే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 13 మంది మైనర్లకు విముక్తి : ఆరుగురి అరెస్ట్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జార్ఖండ్‌కు చెందిన ఆరుగురు వ్యక్తులు 13 మంది మైనర్లను తమిళనాడులో వివిధ ఫ్యాక్టరీల్లో పని చేయించేందుకు తీసుకు వెళ్తున్నారు. ఏలూరు రైల్వే ఎస్ఐ శివన్నారాయణ ఈ సమాచారం అందుకుని ఏలూరు రైల్వే స్టేషన్లో 14 మందిని విడుదల చేశారు. వీరిని తమిళనాడు లోని వివిధ ఫ్యాక్టరీలలో పని చేయించేందుకు తీసుకు వెళుతున్నట్లు గుర్తించారు.వారిని చిల్డ్రన్ హోమ్‌కు తరలించారు.ఆరుగురు వ్యక్తులను అదుపులకు తీసుకుని అరెస్ట్ చేశారు.

## వేగివాడలోని పేద కుటుంబానికి 'చేయూత ' ఆర్థిక సాయం



**పెదవేగి ,మేజర్ న్యూస్:** ప్రతినెల చేయూత కార్యక్రమం ద్వారా నిస్సహాయ స్థితిలో ఉన్న అభాగ్యులను ఆదుకునే చేయూత కార్యక్రమం ఇప్పటికీ 116 నెలలు పూర్తి చేసుకుంది. ఈ నెలలో పెదవేగి మండలం లోని వేగివాడ బీసీ కాలనీలో ముళ్లగిరి స్వరూపారాణీ కుటుబానికి సహాయం చేయడానికి చేయూత టీం నిర్ణయించారు. స్వరూపారాణి భర్త చనిపోయారు. పిల్లలు పాప లోహిత,బాబు రిషి.ఈ పిల్లలను మేనమామ పెంచుకోవడానికి తీసుకెళ్లారు .ఆయన కూడా చనిపోవడంతో చిన్నారులు తల్లి దగ్గరే ఉంటున్నారు.ప్రస్తుతం గవర్నమెంట్ స్కూల్లో చదువుకుంటున్నారు .వీరికి ఒక పెద్దాయన కరెంటు బిల్లు కట్టుకోమని ఇల్లు ఇచ్చి ఉన్నారు. పేద కుటుంబం అవ్వడం ఆమె కూలి పనికి వెళ్లి పిల్లలను పోషించుకుంటూ పాఠశాలకు పంపిస్తుంది. చేయూత కార్యక్రమం ద్వారా ఈనెల 10వేల రూపాయలు ఒక రైస్ బ్యాగ్, ఒక ఆయిల్ డబ్బాను అందజేసి ఆ కుటుంబానికి సహాయం చేయడం జరిగింది అని చేయూత సభ్యులు వివరించారు.

## 14న పారిశుద్ధ్య పనుల ప్రైవేటీకరణకు నిరసనగా ధర్నా



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరంలో 11,30 రెండు డివిజన్లలో పారిశుద్ధ్య పనుల ప్రైవేటీకరణకు నిరసనగా ఈనెల 14వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని ఏ.పీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏలూరు నగర కమిటీ సమావేశం తీర్మానించింది. పాండురంగ థియేటర్ వద్ద గల కార్మిక సంఘాల కార్యాలయంలో ఫెడరేషన్ ఏలూరు నగర కమిటీ సమావేశం యూనియన్ అధ్యక్షులు లావేటి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. సమావేశం వివరాలను యూనియన్ ప్రధాన కార్యదర్శి పట్నాల నూకరాజు నేడు పత్రికలకు విడుదల చేశారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, నగరపాలక సంస్థ అధికారులు పారిశుద్ధ్య పనుల ప్రైవేటీకరణకు నగరంలో శ్రీకారం చుట్టారని తెలిపారు. సమావేశంలో యూనియన్ నాయకులు బంగారు వెంకటేశ్వర రావు, కారు దుర్గారావు, చవిటి అనిల్, అంతోనీపాల్, పంతం చిన్న నాగరాజు, తానంకి జార్జి, బాలు, కాళిదాసు, రేణుకేశ్వర రావు, ఎం.జార్జి, రాజు, నక్క కృష్ణ, అర్లప్ప, మరియన్న, జయకుమార్, కిషోర్, ఏసురత్నం రాము, అప్పలరాజు,రత్నబాబు తదితరులు పాల్గొన్నారు. నగరంలో పాశుద్ధ్య పనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 14వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ధర్నాలో అన్ని సర్కిల్స్ కు చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొవాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

# హేలాపురి ఉత్సవం అర్ధవంతంగా నిర్వహించాలి

- అధిక మొత్తంలో కొనుగోలు చేసిన ముగ్గురికి బహుమతులు
- ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**ఏలూరు, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఏలూరు సర్. సి. ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న హేలాపురి ఉత్సవం ప్రజలకు ఉపయోగపడేలా అర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. హేలాపురి ఉత్సవం ఏర్పాట్లపై శనివారం సాయంత్రం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిఎస్టి ఫలాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు షాపింగ్ ఫెస్టివల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. షాపింగ్ ఉత్సవంలో పెద్ద ఎత్తున స్టాల్స్ ను ఏర్పాటు చేసేలా వర్తకులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలను మరింత ఉత్సాహపరి చేందుకు హేలాపురి ఉత్సవం సమయంలో అధిక మొత్తంలో షాపింగ్ చేసిన వారి పేర్లను ఉత్సవం చివరి రోజున డ్రా తీసి ముగ్గురికి బహుమతులు అందజేయాలన్నారు. హేలాపురి ఉత్సవ ఆవరణలో ఫుడ్ కోర్టులు వంటివి ఏర్పాటుచేయాలనీ,చిన్న పిల్లలను ఉత్సాహపరిచే కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా హేలాపురి ఉత్సవాలు నిర్వహించాలని, వర్షం వస్తే ప్రజలు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. జిల్లా అధికారులు అందరూ వారి కుటుంబ సభ్యులతో జిల్లా అధికారులు అందరూ వారి కుటుంబ సభ్యులతో హేలాపురి ఉత్సవాలలో పాల్గొనాలని చెప్పారు. డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, వాణిజ్య పనులు శాఖ జాయింట్ కమిషనర్ నాగార్జున రావు,ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్,నగర పాలక సంస్థ కమిషనర్ ఏ భాను ప్రతాప్, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి అంగన్వాడీ కేంద్రం నెం,150 లో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోరి బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన, లింగ వివక్ష గురించి, పర్సనల్ ఐజానిక్స్ గురించి పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో టి.భవాని,డి వెంకటేశ్వరమ్మ, బి జ్యోతి కుమారి, డి విజయలక్ష్మి, ఏ భవాని, సిహెచ్ విజయ దుర్గా, కే లావణ్య తదితర అంగన్వాడీ సిబ్బంది,అంగన్వాడి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పెదమైన వాని లంక గ్రామంలో శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం మొగల్తూరు ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపరవైజర్ సీహెచ్ దుర్గా భవాని మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు.తల్లి దండ్రులకు, గురువులకు,పెద్దలకు లోబడి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. చట్టాలు, భేటీ బచావో భేటీ పడావో, ఫోక్సో చట్టం, సైబర్ క్రైమ్,బాల్యవివాహాల నియంత్రణ చర్యలు, కేరిరీ గైడెన్సిడెన్స్ లపై అవహాగాన కల్పించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ సిహెచ్ నరసింహస్వామి,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద అర్చకుడిని ఆదుకోండి - కుటుంబం వినతి



కాజులూరు, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా యానాం తాలూకా కోలంక గ్రామంలో నివాసం ఉంటూ దేవస్థానం అర్చకునిగా సేవ చేసుకుంటున్న వింజరపు సత్తిబాబు కు కుటుంబం దాతల నుండి సహాయం కోసం ఎదురు చూస్తోంది. కాగా గత నెల 20వ తేదీ రాత్రి 8 గం.ల సమయం నందు రోడ్డు ప్రమాదంలో తలకు దెబ్బ తగలటం వలన ఆయనను కాకినాడ న్యూరో స్టార్ హాస్పిటల్ నందు చేర్పించారు. వైద్యం జరుగుతోంది. వైద్యం నిమిత్తం సుమారుగా 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా వేశారు. కానీ 20 రోజుల్లోనే రూ.7.5 లక్షల వరకు ఖర్చయింది. గ్రామపెద్దలు స్పందించి కొంత సహాయం చేసారు. అప్పటినుంచి ఐసీయూలోనే ఉంచి వైద్యం ఆర్చకునికి అందిస్తున్నారు.

అంత భారం వైద్యం ఖర్చులు మోయలేని ఆ అర్చకునికి దాతలు సహృదయంతో అందరూ సహాయ సహకారాలు అందించ గలరని కుమార్తె వింజరపు ప్రసన్న అక్షయ కోరారు.కనుక దాతలు 7075335536 ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం చేసి వైద్య ఖర్చులకు ఆదుకోవాలని మనవి చేసారు. దయగల దాతలు సహాయం అందించ గలరని ఆమె కోరుతున్నారు.

# మొగల్తూరు సొసైటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం



మొగల్తూరు,మేజర్ న్యూస్ : మొగల్తూరుసహకార సంఘ కార్యాలయంలో శనివారంచైర్ పర్సన్ గా నిప్పులేటి తారక రామారావు, పర్సన్స్ గా కౌరు నాగేశ్వరరావు, మైల బత్తుల రాంబాబు, ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రభుత్వ సలహాదారుడు ఎం ఏ షరీఫ్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు అత్యధిక సేవలు అందించి ఆంధ్రాలోనే నెంబర్ వన్ సహకార సంఘముగా ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొల్లాటి గోపికృష్ణ అధ్యక్షత వహించగా, డెల్టా నీటి ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు గుబ్బల మా రాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ , జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మైల వసంతరావు, టిడిపి మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, జనసేన పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు ,మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్ వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, కొప్పర్రు నీటి సంఘం అధ్యక్షుడు కత్తుల శ్రీనివాస్, సంఘ సీఈవో కొత్తపల్లి గోవిందరాజులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అవాస్తవాలు మాట్లాడుతున్న పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పై, మండల టీడీపీ అధ్యక్షుడు మీద చేస్తున్న, పెనుమంట్ర వైసిపికి చెందిన పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ విమర్శలు అన్నీ అవాస్తవమని మండల టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఈ మేరకుమండల టీడీపి అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి,క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి రామకృష్ణ, పెనుమంట్ర టౌన్ కమిటీ అధ్యక్షులు గంటా వాసు, పంచాయతీ 3 వ వార్డు సభ్యులు సనమండ్ర సుధాకర్, బి.సి.సెల్ నరాల శెట్టి వెంకటేశ్వర రావు,తదితరులు జరిగిన వాస్తవాలు వివరించారు.ఎమ్మెల్యే పితాని నియోజకవర్గం అభివృద్ధికి పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీ పాలక మండలితోకలుపుకు వెళ్తుంటే ఈ విమర్శలు తగవని వారు అన్నారు.పంచాయతీ ద్వారా జరిగే అభివృద్ధి కార్యక్ర మాల్లో స్థానిక రాజకీయాలు, పార్టీల విభేదాలు ఉండ కూడదన్న విషయం వై సి పి స్థానిక నాయకులు గ్రహించాలని వారు కోరారు.

## డైమండ్స్ లయన్స్‌చే ఆరోగ్య పరిరక్షణ శిబిరాలు





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా స్థానిక గుణ్ణం ఫంక్షన్ హాల్, ఉమర్ అలీషా పీఠంలోను జరుగుతున్న ప్రత్యేక ధ్యాన శిక్షణా తరగతులు రేపటితో ముగుస్తున్నాయని లయన్స్ బడుగు చంద్ర శేఖర్ లయన్ కరిబండి రామకృష్ణలు అన్నారు. మానసిక ఆందోనలు మతిమరుపు లాంటి ఆరోగ్య సమస్యలుని ధ్యానంతో అదిగమించే విధంగా ఈ శిబిరాలు శ్రమిస్తున్నాయని లయన్ గట్టిం మాణిక్యాల రావు లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజుల సహకారం తో మానసిక రుగ్మాతల పై డైమండ్స్ లయన్స్ ప్రత్యేక ద్రుష్టి పెట్టిందని ఆదివారంతో ఈ ప్రత్యేక తరగతులు ముగుస్తాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యార్థులకు మండల స్థాయి ఓవరాల్ ఛాంపియన్ షిప్



**పెనుగొండ,మేజర్ న్యూస్:** 2025 2026 విద్యా సంవత్సరానికి గాను పెనుగొండ మండల స్థాయి అండర్ -14, అండర్-17 క్రీడా పోటీలలో భాష్యం పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి “ఓవరాల్ ఛాంపియన్షిప్” కైవసం చేసుకున్నారు. స్థానిక కంబాలవారి వీధిలో గల భాష్యం పాఠశాల విద్యార్థులు ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల వేదికగా నిర్వహించిన పోటీలలో కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, కోకో, అథ్లెటిక్స్, చెస్, షటిల్ వంటి విభాగాలలో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి సత్తా చాటారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి. అప్పారావు మాట్లాడుతూ మండల స్థాయిలో 35 మంది విద్యార్థులు విజేతలుగా నిలవడం మా పాఠశాలకు గర్వకారణం. వీరు త్వరలో జరగబోయే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను సమర్ధంగా తర్ఫీదు చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు వై.రవికుమార్ ను ప్రశంసిస్తూ, ఆయనను స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు బెస్ట్ మండల వ్యాయామ ఉపాధ్యాయునిగా పురస్కారంతో సత్కరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా భాష్యం జోనల్ ఇన్‌చార్జ్ ఏ.శ్రీమన్నారాయణ రెడ్డి,చాంప్స్ ఇన్‌చార్జ్ రాణి రోజా,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# చదువుతోపాటు దేశభక్తి ,సంస్కృతి పట్ల ఆసక్తి కలిగించాలి






**– సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఉపాధ్యాయులే**
**– 45 మంది ఉపాధ్యాయులను సత్కరించిన కేంద్ర మంత్రి వర్మ,ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఉపాధ్యాయులేనని, విద్యార్థులు సాధించిన విజయలే ఉపాధ్యాయులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం డిఎన్నార్ రామకృష్ణ సభ భవనంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమవరం డివిజన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా డివిజన్ లోని 45 మంది ఉత్తమ ఉపాధ్యాయులను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అక్షర కార్మికుడు ఉపాధ్యాయులని, నాకు ఇష్టమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు.శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే, గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు అని,ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అని అన్నారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనదని, గురువు విద్యార్థుల జీవితాల్లో వెలుగు అని, శిష్యుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించే ఒకే ఒక్క వ్యక్తి ఉపాధ్యాయులని అన్నారు. అనంతరం భీమవరం డివిజన్లోని 45 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు.

కార్యక్రమంలో డిఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ సుంకర మాణిక్యాలరావు, గౌరవ అధ్యక్షులు ఎం జనార్ధన్, రాష్ట్ర అధ్యక్షులు వి సుబ్రహ్మణ్య రాజు, మాజీ అధ్యక్షులు వి సుందర్ రామ్, మామిడిశెట్టి ఏడుకొండలు, హరి రాఘవేంద్ర సింగ్, నందమూరి రాజేష్, తాళ్లపూడి దుర్గంజలి కుమారి, సుభద్రా దేవి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ధనధాన్య కృషితో రైతులకు ఉపయోగాలు : వలవల బాబ్జి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం రూరల్ మండలం వెంకట్రామన్న గూడెం గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పీఎం ధనధాన్య కృషి యోజన,పప్పు ధాన్య స్వలంబన మిషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్మిక బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి).

ఈ సందర్బంగా బాబ్జి మాట్లాడుతూ వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖ మరియు ఆహార ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించిన 1100కి పైగా ప్రాజెక్టులు ప్రారంభమవడం రైతులకు, గ్రామీణాభివృద్ధికి ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రైతులు స్వయం సమృద్ధిగా ఎదగడం, వ్యవసాయ మౌలిక సదుపాయాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, పరిమి రవికుమార్, పసుమర్తి రామలక్ష్మణ్, దలై తిరుమలరావు, పలు నాయకులు పాల్గొన్నారు.

# సమాజానికి గురువులే ఆదర్శం





**– డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను సన్మానించిన ఎమ్మెల్యే రోషన్**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం పట్టణంలో ఆలపాటి గంగా భవాని ఫంక్షన్ హాల్లో డీఎస్సీ 2025 పరీక్షల్లో విజయం సాధించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఘనంగా సన్మానించారు. పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన డి.ఎస్సీ –2025 పరీక్షల్లో విజయం సాధించిన ఉపాధ్యాయులను శాసనసభ్యులు ఘనంగా సన్మానించారు. సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ గురువులు సమాజానికి ఆదర్శమని, నాటి వైసీపీ ప్రభుత్వంలో గురువులపై కక్ష సాధింపులకు పాల్పడితే,కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ తీసి ఇచ్చిన మాట నిలబెట్టుకుని నూతన ఉపాధ్యాయులను నియమించిందని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,మెగా డీఎస్సీ నిర్వహించి రాష్ట్రంలో నూతన ఉపాధ్యాయులను నియమించారని అన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో డీఎస్సీలో విజయం సాధించి ఉపాధ్యాయులుగా నియమితులైన వారిని ఎమ్మెల్యే జ్ఞాపికలుతో పాటు శాలువలతో సత్కరించారు.నియోజకవర్గంలో మొత్తం 150 మంది కొత్త ఉపాధ్యాయులు ఎంపిక కావడం పూర్వజన్మ సుకృతం అన్నారు.రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యాం సుందర్ శేషు మాట్లాడుతూ డి.ఎస్సీ పేరు చెబితే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గుర్తుకు వస్తాడని,జాబ్ రావాలంటే బాబు రావాలనే అంతగా నమ్మకం కలిగించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ లతోపాటు ఉపాధ్యాయులు,జెడ్పిటీసీ పోల్నాటి బాబ్జి,జనసేన కన్వీనర్ మేకా ఈశ్వరయ్య,రాష్ట్ర బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టి బోయిన రామలింగేశ్వరరావు,పల్లి శ్రీను, కౌన్సిలర్ వలవల తాతాజీ, పరిమి సత్యనారాయణ, పెనుమర్తి రాంకుమార్,సొసైటీ చైర్మన్ మానికల నాగేశ్వరరావు,రావూరి కృష్ణ, పగడం సౌభాగ్యవతి,బురుజు ఉమామహేశ్వరి, బొబ్బర రాజ్ పాల్ కుమార్,పాతూరి అంబేద్కర్,ఈడ శ్రీనివాస్, చెరుకూరి శ్రీధర్,రాజాన సత్యనారాయణ,చిట్రోజు తాతాజీ,కోనేరు సుబ్బారావు, వీరితో పాటు నాలుగు మండలాల అధ్యక్షులు, కూటమి నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఆప్కాబ్ ఛైర్మన్ 'గన్ని'



**భీమడోలు,మేజర్ న్యూస్ :** పలు ఆరోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న బాధితులకు వైద్యఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏపీ ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అందజేశారు. శనివారం భీమడోలు కార్యాలయం వద్ద 20 మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.12,89,138 విలువ కలిగిన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల పోస్టర్ విడుదల



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని ప్రతి పేదవానికి వైద్యం అందాలని ఆయన కోరిక మేరకు వీటిని నిర్మించ తలపెట్టారని మచిలీపట్నం పార్లమెంటు పార్టీ పరిశీలకులు జెట్టి గురునాధరావు అన్నారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శనివారం కోటి సంతకాల పోస్టర్ విడుదల కార్యక్రమం స్థానిక గురునాధరావు పార్టీ కార్యాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్లు జగ్గవరపు జానకి రెడ్డి,బొద్దు వెంకటేశ్వరరావు,ముసునూరి వెంకటేశ్వరరావు,మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి,సారాధ్యంలో జరిగింది.ఈ సందర్భంగా గురునాధరావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ప్రైవేటీపరం చేయాలని నిర్ణయాన్ని వైయస్సార్ పార్టీ వ్యతిరేకిస్తోందని వెంటనే ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణతో ఉద్యమ బాట పట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు చైతన్యవంతులై ఉద్యమానికి బాసటగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గంలో 4 మండలాల పార్టీ పెద్దలు,రాష్ట్ర,జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర కుమార్,పట్టణ అధ్యక్షులు కర్పూరం గుప్త,బి.వి.ఆర్ చౌదరి,పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రణాళిక పోస్టర్ ను విడుదల చేశారు.

## కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం

**– అమరావతి నేత్ర వైద్యులు డాక్టర్ అహ్మద్ అలీ,డాక్టర్ దేగల స్వరూప్**



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని అమరావతి నేత్ర వైద్యులు డాక్టర్ అహ్మద్ అలీ, డాక్టర్ దేగల స్వరూప్ అన్నారు. శనివారం మార్టేరులోని రోటరీ క్లబ్ భవనం లో స్థానిక మానవతా మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో వారు పాల్గొని, సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరం అయిన వారికి కేవలం 400 రూపాయలకు కళ్ల జోళ్ళు ఇచ్చారు. అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు శిరం విశ్వనాథం, బండి ప్రసాద్, జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణ మూర్తి, అమృత వాక్కుల సత్యనారాయణ, చదువుల వెంకట నరేంద్ర,కర్రి కృష్ణారెడ్డి, పడాల జగన్నాధ రెడ్డి,నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.